తెలుగు డిజిటల్ పత్రిక

వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

పాలిసెట్ ఫలితాలు విడుదల

వరంగల్ విద్యార్థికి ఫస్ట్ ర్యాంక్

టీ మీడియా, మే 23, వరంగల్ : తెలంగాణ పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి నిర్వహించిన పాలిసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్షలో 82.94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బాలురు 79.92 శాతం మంది, బాలికలు 86.38 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

ఫస్ట్ ర్యాంక్
నామాల లోకేష్
(వరంగల్)

సెకండ్ ర్యాంక్
బానోతు హేమనాథ్
(సూర్యాపేట)

పాలిసెట్‌కు హాజరైన అభ్యర్థులు తమ హాల్ టికెట్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలు ఎంటర్ చేసి ఫలితాలను పొందోచ్చు.

నవ భారత నిర్మాణంలో యువశక్తి..

51వేల మందికి మోదీ ఉద్యోగ పత్రాలు

టీ మీడియా, మే 23, ఢిల్లీ బ్యూరో: దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రోజ్‌గార్ మేళా' శనివారం (మే 23) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానం ద్వారా హాజరై, వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఎంపికైన 51,000 మందికి పైగా యువతకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశారు.

> "దేశవ్యాప్తంగా ఉన్న వేలాది మంది యువతకు, వారి కుటుంబాలకు ఎంతో ముఖ్యమైన రోజు. కొత్తగా కొలువులు సాధించిన యువత దేశ అభివృద్ధి ప్రయాణంలో కీలక భాగస్వాములు కాబోతున్నారు.
> – ప్రధాని నరేంద్ర మోదీ

- దేశవ్యాప్తంగా మొత్తం 47 ప్రాంతాల్లో ఈ మెగా నియామక ప్రక్రియ.
- రైల్వే, బ్యాంకింగ్, రక్షణ, ఆరోగ్యం, ఉన్నత విద్య హోం వ్యవహారాలు, ఆర్థిక సేవలు వంటి కీలక రంగాలు.
- ఇప్పటివరకు 18 విడతల్లో సుమారు 12 లక్షల మందికి పైగా ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ.
- కొత్త అవకాశాల ద్వారా యువశక్తిని బలోపేతం చేయాలనే తమ ప్రభుత్వ నిబద్ధతకు రోజ్‌గార్ మేళా నిదర్శనం.

మే 27 నుంచి పాలిసెట్ కౌన్సెలింగ్

రాష్ట్రంలో వచ్చే అకాడమిక్ ఇయర్‌కు సంబంధించి (2026-27) ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో అడ్మిషన్లకు ఈ నెల 27వ తేదీన కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. అడ్మిషన్ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు విడతల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్, పాలిసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన విడుదల చేశారు.

- ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్ సీట్లను జూన్ 6వ తేదీన కేటాయిస్తారు.
- అదే నెల 9వ తేదీన పాలిటెక్నిక్ అకాడమిక్ ఇయర్ ప్రారంభం అవుతుంది.
- చివరి విడత కౌన్సెలింగ్ జూన్ 15వ తేదీన ప్రారంభమై 22వ తేదీతో ముగుస్తుంది.
- జూన్ 27వ తేదీ నుంచి 30 వరకు ఇంటర్నల్ స్లైడింగ్ నిర్వహిస్తారు.
- స్పాట్ అడ్మిషన్లను జూలై 1 నుంచి 8 తేదీల మధ్య పూర్తిచేసుకోవాలి.

తొలి విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ ఇదీ

మే 27-31	ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్
మే 29 – జూన్ 1	సర్టిఫికెట్ వెరిఫికేషన్
మే 29 – జూన్ 3	వెబ్ ఆప్షన్ల నమోదు
జూన్ 6	సీట్ అలాట్‌మెంట్
జూన్ 6 – 9	ఫీజు చెల్లింపు, ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్
జూన్ 8, 9	సీటు పొందిన కాలేజీల్లో రిపోర్టింగ్
జూన్ 9	విద్యా సంవత్సరం ప్రారంభం

★ ఈ నెల 13వ తేదీన పాలిసెట్ నిర్వహించారు. ఈసారి రిజల్ట్స్ విడుదలకు ముందే కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను జారీ చేయడం విశేషం.

ఇంజినీరింగ్ చదివే వారికి గుడ్ న్యూస్

-2030 నాటికి ఆ సెక్టార్‌లో భారీగా

టీ మీడియా, మే 23, ఢిల్లీ బ్యూరో: ఇంజినీరింగ్ చదివేవారికి కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ శుభవార్త అందించింది. 2030 నాటికి భారీగా పరిశ్రమలు ఉద్యోగాలు పెరుగుతాయని తెలిపింది. ఈ రంగంలో లక్ష ఇంజినీరింగ్ ఉద్యోగాలు పెరుగుతాయని స్పష్టం చేశారు.

- 2030 నాటికి భారతలో డేటా సెంటర్ సామర్థ్యం 1.5 గిగావాట్ల నుంచి 6.5 గిగావాట్లకు పెరుగుతుంది.
- ఇది మరింత విస్తరించనుంది, దీని వల్ల లక్షం ఇంజినీరింగ్ ఉద్యోగాలు క్రియేట్ అవుతాయి.
- 6జి, సెమి కండక్టర్లు, AI, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో భారత వేగంగా అభివృద్ధి చెందుతోంది.
- భవిష్యత్ మొత్తం డేటా నియంత్రణ, డిజిటల్ మౌలిక సదుపాయాలు, సాంకేతిక పర్యావరణ వ్యవస్థల చుట్టూ.
- ఇతర చోట్ల ఆవిష్కరణల కోసం ఎదురుచూడకుండా భారతలోనే కొత్త ఆవిష్కరణలు.